GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 343 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 22.06.2025 | పేజీలు : 3

## బీఆర్కే బీచ్‌లో అంతర్జాతీయ
# యోగా వేడుకలు

### పాల్గొన్న ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు సీఎం, డిప్యూటీ సీఎం
### మూడు లక్షలకు మందికిపైగా పాల్గొని గిన్నిస్ రికార్డు



**టి మీడియా, జూన్ 21, విశాఖపట్నం:**
నెలన్నర రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న యోగాంధ్ర యజ్ఞం ఫలించింది! యోగాంధ్ర పేరుతో విశాఖలో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 11వ అంతర్జాతీయ యోగాడే కార్యక్రమం దిగ్విజయమైంది! యంత్రాంగమంతా మోహరించి చేసిన కృషి క్షేత్రస్థాయిలో సత్ఫలితాన్నచ్చింది. ప్రభుత్వం చేసిన కృషికి ఫలితంగా లక్షలాది మంది ప్రజలు తెల్లవారుజాము నుంచే స్వచ్ఛందంగా తరలివచ్చి యోగాడే వేడుకల్లో భాగస్వాములయ్యారు. కార్యక్రమానికి తిరుగులేని విజయాన్ని కట్టబెట్టారు. అందరి కృషి, భాగస్వామ్యానికి బోనస్?గా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు యోగాంధ్ర వశమయ్యాయి.

ఏపీలో విశాఖ సా గర తీరాన 3 లక్షల మందికి పైగా ప్రజలు యోగా ఆసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, లోకేశ్ సహా రాష్ట్ర మంత్రులతోపాటు లక్షలాది మంది ప్రజలు యోగా గురువులు, ప్రావీణ్యుల ఆధ్వర్యంలో తనువు, మనసును ఏకం చేస్తూ యోగా ముద్రలు వేశారుఆసీనులపై ఉత్సాహంగా పాల్గొని : 'యోగా ఫర్ వన్ ఎర్త్ –వన్ హెల్త్



' నినాదంతో 11వ ఇంటర్నేషనల్? యోగాడే కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం విశాఖలో నిర్వహించింది. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు లక్షలాది మంది ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై యోగాసనాలు వేశారు. ఈ ఉదయం 7 గంటల నుంచి 7 గంటల 45 వరకు, 45 నిమిషాలపాటు, ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు, గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, లోకేశ్ సహా మంత్రులు, ప్రజలు యోగాసనాలు, యోగముద్రలు వేశారు. ఉదయం 5 గంటల నుంచే విశాఖ, విజయ నగరం, శ్రీకాకుళం సహా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు విశాఖ తీరానికి చేరుకున్నారు. తమకు కేటాయించిన స్థలంలో ఆసీనులై ఉత్సాహంగా ఎదురుచూశారు.విశాఖ వేదికగా 3 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొన్న యోగంధ్ర కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో పాగా వేసింది. ఇదే అంశంలో 2023లో సూరత్ యోగా నెలకొల్పిన రికార్డును విశాఖ యోగాంధ్ర బద్ధలుకొట్టింది. గతంలో సూరత్ లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో లక్షా 47 వేల మంది పాల్గొనగా, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి వేదికైన విశాఖలో 3 లక్షల వెయ్యి మంది భాగస్వాములయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో యోగాంధ్ర ఈ గిన్నిస్ రికార్డును ఘనత సాధించింది. మనంగా మారుతుంది : మనిషి ఈ విశ్వంలో ఒంటరి కాదని, ప్రకృతిలో భాగస్వామి అన్న విషయాన్ని యోగా గుర్తుచేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యోగా ద్వారా "నేను" అన్న భావన "మనం"గా మారుతుందన్నారు. ఈ భావన సామాజిక హితానికి దోహదపడుతుందని భారత సంస్కృతి కూడా ఇదే విషయాన్ని సమర్థిస్తుందని పేర్కొన్నారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తపాలాశాఖ విడుదల చేసిన ప్రత్యేక స్టాంప్?లతో కూడిన ఆల్బన్?ను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రధాని మోదీకి అందజేశారు. ప్రధాని లాంఛనంగా ఆవిష్కరించారు. పోస్టల్ స్టాంపల్ లోతో కూడిన ఆల్బమ్ ను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా కేంద్ర, రాష్ట్ర మంత్రులకు అందజేశారు.

## ఎయిరిండియాకు డీజీసీఏ
# షోకాజ్ నోటీసులు

### ఆ ముగ్గురు అధికారులను తొలగించాలని ఆదేశం



**టీ మీడియా, జూన్ 20, ఢిల్లీ బ్యూరో:**
అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో ఎయిరిండియాకు చెందిన ముగ్గురు అధికారులపై వేటు పడింది. డివిజనల్ ఉపాధ్యక్షుడు సహా ముగ్గురు సీనియర్ అధికారులను తొలగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్? సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిరిండియాను ఆదేశించింది. సిబ్బంది షెడ్యూలింగ్, రోస్టర్ బాధ్యతల నుంచి ఆ ముగ్గుర్ని తప్పించాలని సూచించింది. వారిపై అంతర్గత క్రమశిక్షణకు సంబంధించి విచారణ జరిపి పది రోజుల్లో నివేదిక సమర్పించాలని డీజీసీఏ సూచించింది.

#### పదేపదే నిబంధనలు ఉల్లంఘించారు

డీజీసీఏ రోస్టరింగ్ బృందంలోని ముగ్గురు ఎయిర్ ఇండియా అధికారులను విధుల నుంచి తొలగించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది. వారు పదేపదే నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొంది.ఆ ముగ్గురు అధికారులను అన్ని షెడ్యూలింగ్, రోస్టరింగ్ విధుల నుంచి తొలగించండి. అంతర్గత క్రమశిక్షణ చర్యలు తీసుకోండి. దీనిపై 10 రోజుల్లోపు మాకు నివేదిక ఇవ్వండి. ఆ ముగ్గురు అధికారులను నాన్?–ఆపరేషన్ విధులకు మాత్రమే పరిమితం చేయండి. భవిష్యత్ ఆడిట్?/ తనిఖీల్లో ఏమైనా ఉల్లంఘటనలు జరిగినట్లు గుర్తిస్తే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటాం. జరిమానాలు, లైసెన్స్ సస్పెన్షన్?, ఆపరేటర్ అనుమతుల ఉపసంహరణ లాంటి కఠిన చర్యలు తప్పవు."

#### డీజీసీఏ ఆదేశాలను పాటిస్తాం

డీజీసీఏ ఆదేశాలను అమలు చేసినట్లు ఎయిర్? ఇండియా ప్రకటించింది. సదరు అధికారులపై చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. 'ఇకపై ఐఓసీసీ ప్రత్యేక పర్యవేక్షణ చేస్తారు. భద్రత ప్రోటోకాల్?లను కచ్చితంగా పాటిస్తాం' అని పేర్కొంది.


#### టైమ్ సెన్స్ లేదు

విమాన ప్రయాణ సమయ నియమాలను ఉల్లంఘించినందుకు డీజీసీఏ–ఎయిర్? ఇండియా అకౌంటబుల్ మేనేజర్?కు షోకాజ్? నోటీసులు జారీ చేసింది.స్పాట్? చెక్ సమయంలో, ఎయిర్ ఇండియా అకౌంటబుల్ మేనేజర్? మే 16, 17 తేదీల్లో బెంగళూరు నుంచి లండన్?కు రెండు విమానాలు నడిపారని గుర్తించాం. ఈ రెండూ నిర్దేశిత 10 గంటల సమయ పరిమితి కంటే మించిపోయాయి. ఇది సివిల్ ఏవియేషన్? రిక్వైర్మెంట్? నిబంధనలను ఉల్లంఘించడమే. దీనిపై 7 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలి. లేకుంటే తగు చర్యలు తీసుకుంటాం" అని డీజీసీఏ నోటీస్?లో పేర్కొంది.ఈ నెల 12న అహ్మదాబాద్‌లోని అ ం తె ర్జా తీ య ం విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఎయిరిండియా విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మొత్తం 2 7 2 మంది చనిపోయారు. వారిలో 2 4 1 మంది ప్రయాణికులు కాగా, ఐదుగురు వైద్య విద్యార్థులు, స్థానికులు ఉన్నారు.

# చరిత్ర సృష్టించాం

### • యోగాంధ్ర' గ్రాండ్ సక్సెస్: సీఎం చంద్రబాబు • ప్రధానికి కృతజ్ఞతలు

**టీ మీడియా, జూన్ 21, అమరావతీ బ్యూరో:** యోగాంధ్ర సూపర్ హిట్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని వెల్లడించారు. 3 లక్షల 3 వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని తెలిపారు. ఒకేసారి 2 గిన్నిస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని గుర్తు చేశారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామని హర్షం వ్యక్తం చేశారు.ప్రకృతి కూడా కరుణించిందన్నారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని వివరించారు. వరుణదేవుడు కూడా కరుణించాడని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధానమంత్రి యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని కొనియాడారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు.నా పిలుపుతో వృద్ధులు కూడా ఆసనాలు వేశారు: యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 26 జిల్లాల్లో 26 థీమ్ థీమ్ బేస్డ్ యోగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారన్నారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్ల మంది యోగా చేశారని తెలిపారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని, నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారన్నారు. తన పిలుపుతో వృద్ధులు కూడా వచ్చి ఆసనాలు వేశారని సీఎం తెలిపారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీఎం అభినందనలు తెలిపారు.యోగా డే సందర్భంగా ప్రత్యేక డిక్లరేషన్ తీసుకొస్తాం: 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామన్నారు. యోగా వల్ల కుటుంబానికి, రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలని అన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామన్నారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్?తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని ప్రశంసలకు కృతజ్ఞతలు తెలిపారు.క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేద్దాం: సరిహద్దులు లేని మహాసముద్రాలను ఇవాళ విశాఖపట్నం చూసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. బంగాళాఖాతం ఓ వైపు, అనంతమైన యోగా సాధకుల సముద్రం మరోవైపని అన్నారు. అంతర్జాతీ య యోగా దినోత్స ప్రచార విజయాన్ని గుర్తించడానికి ప్రధానమంత్రి మోదీతో పాటు లక్షలాది మంది పౌరులతో తాను జత కలిశానన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తమకు అవకాశం ఇచ్చిన ప్రధానమంత్రికి సీఎం కృతజ్ఞతలు తెలిపారుఈ చారిత్రాత్మక సమావేశం యోగా శక్తి ద్వారా ఆరోగ్యం పట్ల మన నిబద్ధతను చాటిందన్నారు. ఈ రికార్డు స్థాయి కార్యక్రమాన్ని సాధ్యం చేసిన పాల్గొన్నవారిని, నిర్వాహకులను స్వచ్ఛంద సేవకులను అభినందిం చారు. క్రమం తప్పకుండా యోగాభ్యాసం తో ఆరోగ్యకరమైన సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ వైపు ముందుకు సాగుదామని చంద్రబాబు ఆకాంక్షించారు.



# పెన్షన్ అవకతవకలపై.... ప్రభుత్వం ఫోకస్

### ఆడిట్ దిశగా అడుగులు!



**టి మీడియా, జూన్ 21, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న చేయూత, ఆసర పెన్షన్‌ల పంపిణీలో ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో.. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే ఉపాధి హామీ పథకం తరహాలో ఇప్పుడు చేయూత పెన్షన్ల పంపిణీపై కూడా సామాజిక తనిఖీలు నిర్వహించాలని యోచిస్తోంది. ఇందుకోసం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 44.20 లక్షల మందికిపైగా ప్రజలు చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వీ రి ల లో వృద్ధులు 16.44 లక్షలు, వితంతువులు 15.85 లక్షలు, దివ్యాంగులు 5.16 లక్షలు, ఒంటరి మహిళలు 1.43 లక్షలు, గీత కార్మికులు 67 వేల మందికిపైగా ఉన్నారు. అలాగే బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, బీడీ టేకెదారులూ ఈ లబ్ధిదారుల జాబితాలో ఉన్నారు. ప్రస్తుతం సాధారణ పెన్షన్ రూ.2,016 కాగా, దివ్యాంగులకు రూ.4,016 చొప్పున మంజూరవుతోంది. అయితే ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నట్టు ప్రభుత్వానికి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి.ఈ నేపథ్యంలో పెన్షన్ల విధానంలో అవకతవకలను నివారించి, పారదర్శకతను పాటించేందుకు సామాజిక తనిఖీలు చేపట్టే విషయమై ప్రభుత్వం దృష్టి సారించింది. జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్నట్లుగా, చేయూత పెన్షన్లపై కూడా సామాజిక తనిఖీలు చేయాలన్న ప్రణాళిక కొనసాగుతోంది. ఈ తనిఖీల ద్వారా అక్రమాలను గుర్తించి, బాధ్యులపై చర్యలు తీసుకోవడమే ముఖ్య ఉద్దేశ్యం. నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిగితే, తక్షణమే నివేదికలు సమర్పించి నష్టాన్ని రికవరీ చేయాలని అధికారులు భావిస్తున్నారు. పరిశీలనలు ప్రారంభించే ముందు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సదరు విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించనుంది. తద్వారా వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడం, వాస్తవ లబ్ధిదారులకు ప్రభుత్వం సేవలు అందించనుంది.

# ప్రపంచ పటంలోకి ఎక్కబోతున్న దేవరకద్ర

### దేవరకద్రకు బ్రహ్మోస్





**టీ మీడియా, జూన్ 20 దేవరకద్ర :**
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ క్షణం.దేశంలోనే మూడో డిఫెన్స్ కారిడార్. దేవరకద్ర నియోజకవర్గంలో ఇటీవల ఎమ్మెల్యే జియంఆర్ తో కలసి డిఫెన్స్ ఆఫీసర్ల పర్యటన. మిసైల్ యూనిట్ ఏర్పాటుతో స్థానికంగా 8 వేల మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే అన్నారుదేశంలో ఎన్నో రాష్ట్రాలు, రాష్ట్రంలో ఎన్నో నియోజకవర్గాలు ప్రతిష్టాత్మకమైన సంస్థను ఏర్పాటు చేయాలని పోటీపడ్డ అలుపెరుగని నాయకుడు ఎమ్మెల్యే జియంఆర్ కృషి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదం తో దేవరకద్రలో ఏర్పాటు కానున్న మిసైల్ యూనిట్. తెలంగాణలో బ్రహ్మోస్ మిసైల్ తయారీ యూనిట్, డిఫెన్స్ కారిడార్ఏర్పాటు కాబోతోంది. దీనిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి వచ్చింది. మిస్సైల్ యూనిట్ ను మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్రహ్మోస్ జనరల్ డైరెక్టర్, డీఆర్డీవో ఆఫీసర్లను కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు ఇటీవల డీఆర్డీవో ఆఫీసర్లు దేవరకద్రలో పర్యటించి, ఇక్కడ యూనిట్ ఏర్పాటుకు వాతావరణం అనుకూలంగా ఉన్నట్లు, హైదరాబాద్, శంషాబాద్ఎయిర్‌పోర్ట్‌కు దగ్గరగా బెంగళూరుకు నేషనల్ హైవే –44 రోడ్డు కనెక్టివిటీ ఈజీగా ఉన్నట్లు ఆఫీసర్లు స్పష్టం చేశారు. దాదాపుగా రెండు సెంటర్లను ఇక్కడే స్థాపించే అవకాశం రావడం ద్వారా దేవరకద్ర ప్రపంచ పటంలోకి ఎక్కబోతుండడం, సుమారు 6 వేల నుంచి 8 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉండడంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్? రెడ్డి దూరదృష్టి, నియోజకవర్గ అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధి, అంకితభావం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# ప్రతి రోజు యోగా చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**



మారుతున్న జీవన శైలి, పని వత్తిడి వల్ల అనేక ఆరోగ్య సంబంధమైన సమస్యలు ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలను దూరం చేయడానికి ప్రతి దినం యోగా భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మర్రికుంట గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో కలెక్టర్, అధికారులు విద్యార్థులు పాల్గొని యోగా సాధన చేశారు. జిల్లా యోగా ప్రధాన కార్యదర్శి సుగుణ యోగా భ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాంత్రిక జీవితంలో పనిచేస్తూ అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడానికి అవకాశాలు ఉంటాయని, వాటిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి ప్రతి రోజు యోగా చేయాలని సూచించారు. ప్రాచీన కాలం నుండి భారత దేశంలో మన పూర్వీకులు యోగ చేయడం జీవితంలో భాగంగా ఉండేదని, దీనిని 2014 లో భారత ప్రధాని జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా అమలు అయ్యేటట్లు చేశారన్నారు. జూన్ 21 న ప్రపంచ యోగా దినోత్సవం పాటించడానికి కారణం జూన్ 21న సూర్య కాలం మిగతా రోజులకంటే ఎక్కువ సమయం ఉంటుందన్నారు. ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల శరీరానికి ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి, ఒత్తిడిని తట్టుకునే శక్తి కలుగుతుందన్నారు. అదే విధంగా యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్టు తెలిసిన, వాడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, యోగా కార్యదర్శి సుగుణ, ఆయుష్ విభాగం డా. మంజుశ్రీ , డా. ఒమర్ అలీ, డా. జ్యోతి, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతోరోడ్డు ప్రారంభం

**టీ మీడియా, జూన్ 21, మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ 23వ డివిజన్ శ్రీ లక్ష్మి లేఔట్ పరిధిలో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 25,00,000 రూ మంజూరు చేయించి ఈరోజు రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, , ఎన్ ఎమ్ సిఅధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్‌బాబు, మందలపు రమేష్ బాబు, బండ్ల విజయ్ కుమార్, గోలి శ్రీనివాస్, మురళీకృష్ణ, నాగరాజు, విజయలక్ష్మి, రాణి, అనుపమ, మధు, వాసు, రమణ, మురళి, మహేష్, మందలపు శ్రీహరి, వెంకట్, ప్రవీణ్, సతీష్, సందీప్, నాని, హరిబాబు, వెంకటేశ్వరులు, బొడ్డు విజయ్, రమ, నవ్య, సరితారెడ్డి,కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు

- వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్

**టీ మీడియా,జూన్ 21,గోదావరిఖని :**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇంటర్ బోర్డు నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన కు గోదావరిఖని లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం వినతి పత్రం అందజేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూన్న,అధిక ఫీజుల వసూళ్లు చేస్తున్న, అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంటర్ ప్రవేశం కోసం కళాశాలలకు వెళ్తే అడ్మిషన్ ఫీజు 2000 నుండి 5000 రూపాయలు దండుకోవడం జరుగుతుందని,ఇంటర్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్స్ కోసం కళాశాలకు వెళ్తే 3000 ఇవ్వాలని,లేకపోతే సర్టిఫికెట్స్ ఇవ్వమని విద్యార్థులను వారి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తున్న,ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం మండలం అధ్యక్షులు మాతంగి సాగర్,సంగే రాహుల్,గాజుల వినయ్, అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష, యాదగిరి, రమేష్,రాములు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని గ్రామ గ్రామాన వ్యాప్తి చేయడంతో పాటు దేశ వ్యాప్తంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఆవిర్భావ అనంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని ఆరోజే జయశంకర్ సూచించారని ఖాదర్ పాష పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలను కొనసాగించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.యాదగిరి, ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ బండలయ్య, జిల్లా నాయకులు డాక్టర్ రాములు యాదవ్, జే.రమేష్,రామస్వామి, కురుమూర్తి,శాంతారామ్ నాయక్, మండల నాయకులు బలేమియాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం


**టీ మీడియా,జూన్ 21,గోదావరి ఖని :**




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఎన్ టి పి సి,పి టి ఎస్ డి టైప్ అంగన్వాడీ కేంద్రం లో ఉపాధ్యాయురాలు సుజాత యోగా దినోత్సవంని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల చేత యోగా సానాలు,ధ్యానం చేపించారు. విద్యార్థులకు ఈ దశనుండే యోగా చేయడం అలవాటు అయితే శరీరం,మనసు ఉల్లాసంగా ఉత్సాహం గా ఉంటుంది అని అలాగే యోగా ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు అని,యోగసాధనతో పరిపూర్ణ ఆరోగ్యం ఉంటుంది అని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సుజాత అన్నారు. మన దేశమే కాకుండ ప్రపంచం మొత్తం యోగావైపు చూస్తుంది అని పేర్కొన్నారు.

## జగన్నాథ్ రథయాత్రకు అహ్వానం

**టీ మీడియా, జూన్ 21, మేడ్చల్ :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇస్కాన్ దేవస్థాన సభ్యులు ఆహ్వానన్నీ అందజేశారు. కావున ఈ నెల 27న నిర్వహించే శ్రీ జగన్నాథ్ రథయాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొనవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి ఆహ్వానాన్ని స్వీకరించారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ దేవస్థాన సభ్యులు,నిర్వహకులు విద్యాకల్పన, నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలోయోగా దినోత్సవం

**టీ మీడియా, జూన్ 21, మేడ్చల్:**



ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలోని అన్ని గవర్నమెంట్ ఇన్స్టిట్యూషన్స్ నందు యోగ పైన అవగాహన ఏర్పరిచినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా , ఎమ్మెల్యే కెపి.వివేకానంద్


**టీ మీడియా, జూన్ 21, మేడ్చల్ :**




సూరారం డివిజన్ 129 షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎంజాయ్ గార్డెన్స్ నందు శివశక్తి యోగా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాసనాల ద్వారా శారీరక ఉల్లాసం తో పాటు మనసు, ఆలోచన విధానం దృఢంగా మారుతాయని, ప్రతి ఒక్కరూ దైనందిక జీవనంలో యోగాను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శివశక్తి యోగా కేంద్రం ఆచార్యులు మల్లేష్, పూర్ణ, విజయ్, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, హేమలత సురేష్ రెడ్డి, మహమ్మద్ రషీదా రఫీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శికి సన్మానం

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**



ఈ మధ్యకాలంలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నందిమల్ల యాదయ్యని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగి వేణు శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించి కార్యకర్తలకు స్వీట్లు పంచడం జరిగింది. రాష్ట్ర మైనార్టీ నాయకులు అక్తర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు సమద్,వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ, చిన్నంబాయి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, అనీష్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, నల్లబోతుల మాజీ సర్పంచ్ సిరివాటి సురేష్, అబ్దుల్లా, సందీప్, వినయ చారి, మన్యం యాదవ్, నాగార్జున, ఎత్తం చరణ్, వెంకటేశ్వర రెడ్డి, నందిమల్ల రాములు, రాంజీ నాయక్, రాంబాబు, ఇర్ఫాన్, తమ్మల శ్రీను, ఏ మల్లేష్, మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**టీ మీడియా, జూన్ 21 ,ఆత్మకూరు :**




వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్( ఎన్సిసి ) ఉన్నందున,విద్యార్థులకు ఎన్సిసి బృందంచే యోగా ప్రత్యేకత గురించి తెలియజేస్తూ యోగాసనాలు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లతా మరియు గంగాధర్ మరియు వైస్ ప్రిన్సిపల్ అభిలాష మరియు ఎన్సిసి బృందం హరికృష్ణ, రాఘవేందర్ ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మానసిక, శారీరక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం యోగ. ఇది మనస్సు, శరీరం మరియు ఆత్మను పొందడంలో సహాయపడుతుంది. యోగ'అనేది'ఐక్యత'ను సూచిస్తుంది. యోగా పూర్వ కాలం నాటిది. యోగా ఆరోగ్యం మరియు మొత్తం వ్యక్తిత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ యోగాసనాలలో కొన్ని త్రికోణాసనం, వృక్షాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తావాసనం, సర్వాంగాసనం, హనుమానాసనం,గోముఖాసనం మొదలగు ఆసనాలలో కొన్ని విద్యార్థుల చేత చేయించడం జరిగింది. ఈ యోగాసనాలు శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని,సమతుల్యతను పెంచడంలో సహాయపడతాయి, అలాగే ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి. ఇంకా యోగాసనాలు రక్తపోటును తగ్గించడంలో మరియు జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి అని వారు తెలియజేశారు.



## చాయ్ షాప్‌ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 21, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 డివిజన్ గాజులరామారం పరిధిలో దేవేందర్ నగర్ యాదవ్ సంఘం జనరల్ సెక్రటరీ మేకల రమేష్ యాదవ్ గారు నూతనంగా ఏర్పాటు చేసుకున్న గోకుల్ చాయ్ షాప్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఆలేటి శ్రీనివాస రావు, డి. శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురి అయిన కుటుంబాన్ని పరామర్శించిన జిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**



ఈనెల 17వ తేదీ అర్ధరాత్రి పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామంలో హత్యకు గురైన దళిత ఇంటేనికి రేణుక కుటుంబాన్ని శినివారం వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రేణుక ఇరువురి కుమారులు ముగ్గురు కుమార్తెలతో హత్యకు గురి కాబడ్డా అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేణుక కుటుంబము చెప్పిన వివరాల ప్రకారం గట్ల ఖానాపూర్ గ్రామానికి చెందిన చాకలి దాసరి కురుమూర్తి అదే రోజు రాత్రి మా ఇంటికి వచ్చి మా అమ్మతో మాట్లాడి వారిద్దరూ బయటికి వెళ్లిపోయారు. అర్ధరాత్రి 12 తర్వాత వరకు మా అమ్మ ఇంటికి రాకపోయేసరికి అనుమానం వచ్చి గ్రామములో చూడగా ఆచూకీ లభించలేదు. 18 వ తేదీ ఉదయం మా గ్రామానికి సంబంధించిన ఒక వ్యక్తి సమాచారం ఇవ్వగా మేము మా కులం వాళ్లు పాలివారు అందరం వెళ్లి శవం పడి ఉన్న స్థలానికి వెళ్లి చూసినాము. తర్వాత పోలీసు వారికి కూడా సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్, మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎడవల్లి వీరప్ప భోజరాజు, తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ల వెంకటేష్ మాదిగ, మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, గ్రామ పెద్దలు శివశంకర్ హనుమంతు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి స్వరూపిణి విజయదుర్గ అమ్మవారు

- బిఆర్ఎస్ పార్టీవిప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, జూన్ 21, మేడ్చల్:**



సుభాష్ నగర్ డివిజన్ 130 సూరారం మార్కెట్ రోడ్ లోని శ్రీ విజయ దుర్గా సమేత బంగారు మైసమ్మ దేవాలయం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన విజయదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు హేమలత సురేష్ రెడ్డి, మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఆఫీసర్ ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, దేవాలయ చైర్మన్ వెంకటస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్, పందిరి యాదగిరి, గుబ్బాల లక్ష్మీనారాయణ, తారా సింగ్, కావలి రవి, వేణు ముదిరాజ్, గట్టు అశోక్, చెక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## జీడిమెట్ల డిపో కండక్టర్ అంజలికి బంగారు పతకం

**టీ మీడియా, జూన్ 21,మేడ్చల్:**

జీడిమెట్ల డిపో లో ఏ మ్. అంజలి కండక్టర్ , గత 18 సంవత్సరాలు గా విధులు నిరవర్తిస్తు , టీ జి ఏ స్ ఆర్టీసీ సంస్థ స్పోర్ట్స్ విభాగం తరుపున దేశవిదేశాలలో ఆర్చరీ స్పోర్ట్స్ లో తాన నైపుణ్యాన్ని ప్రదృషిస్తూ ఎన్నో బంగారు పతకాలు సాధించడం జరిగింది , 13 జూన్ నుండి 15 జూన్ వరకు ఉత్తరాకాండ్ దేహరాడోన్ లో జరిగిన నేషనల్ మాస్టర్ గేమ్స్ లో టీ జి ఏ స్ ఆర్టీసీ సంస్థ తరుపున పాల్గొని బంగారు పతకం సాధించారు జీడిమెట్ల డిపో మేనేజర్ కె. ఆంజనేయులు శాలువాతో సత్కరించి అబినందనలు తెలుపడం జరిగింది , ఈయొక్క కార్యక్రమము లో డిపో ఉద్యోగులు అందరు పాల్గొని అంజలి కండక్టర్ ని అభినందించారు




## పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**

ఆత్మకూర్ లో శ్రీవాణి హై స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. తనువును మనసును ఉత్తేజంగా ఉంచేది యోగ అని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు స్కౌట్స్ అండ్ గైడ్స్ అనుమతి ఉన్నందున మన విద్యార్థులు యోగాసనాలను తేలికగా చేయగలుగు తున్నారు అని ప్రిన్సిపాల్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందంచే యోగా ప్రత్యేకత గురించి తెలియజేస్తూ యోగాసనాలు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లతా, గంగాధర్, వైస్ ప్రిన్సిపల్ అభిలాష, ఎన్సిసి బృందం హరికృష్ణ, రాఘవేందర్,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మానసిక, శారీరక, ఆధ్యాత్మిక అభ్యాసం యోగ. ఇది మనస్సు, శరీరం, ఆత్మను పొందడంలో సహాయపడుతుంది. యోగ' అనేది'ఐక్యత'ను సూచిస్తుంది. యోగా పూర్వ కాలం నాటిది. యోగా ఆరోగ్యం మొత్తం వ్యక్తిత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ యోగాసనాలలో కొన్ని త్రికోణాసనం, వృక్షాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తావాసనం, సర్వాంగాసనం, హనుమానాసనం,గోముఖాసనం మొదలగు ఆసనాలలో కొన్ని విద్యార్థుల చేత చేయించడం జరిగింది. ఈ యోగాసనాలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని, సమతుల్యతను పెంచడంలో సహాయపడతాయి, అలాగే ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయ పడతాయి. ఇంకా యోగాసనాలు రక్తపోటును తగ్గించడంలో జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి అని వారు తెలియజేశారు.



## మృతురాలు కుటుంభాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**టీ మీడియా, జూన్ 21, వనపర్తి బ్యూరో :**

పెద్దమందడి మండలం గట్లఖానాపూర్ గ్రామానికి చెందిన ఇంటినికి.రేణుకమ్మ ఇటీవల హత్యగావింపబడ్డది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ్రామానికి చేరుకొని దళిత పెదకుటుంబంలో సంఘటన జరగడం దురదృష్టకరం అని విచారం వ్యక్తం చేశారు. భర్త లక్ష్మయ్య, కూతుర్లు, కుమారులను పరామర్శించి ధైర్యం చెప్పి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డి.ఎస్.పి కి ఫోన్ చేసి ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకొని శిక్షించాలని కోరారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చి ప్రభుత్వపరంగా రావలసిన పక్కాగృహం,నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ధైర్యం కోల్పోకుండా పిల్లలను చదివించాలని నా సహకారం ఉంటుందని తెలిపారు. నిరంజన్ రెడ్డి వెంట మాజీ సర్పంచ్ వెంకటేష్, కోమటి.శ్రీను, హనుమంతు, శివరాములు, వడ్ల. గోవిందు, చిన్న కృష్ణ ఉన్నారు.

